# పుట్టగొడుగుల్లా ఫ్లెక్సీలు

# క్రమమా సక్రమమా

## ● అయోమయంలో ప్రజలు ● అనుమతులు నిలిపివేసి యాడాది గడుస్తున్న చర్యలు శూన్యం ● తుంకుంట, శామీర్ పేట్ లో కొత్త నిర్మాణాలు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 18**

పట్టణాలు పల్లెలు తేడాలేకుండా పుట్టగొడుగుల్ల వెలుస్తున్న ఫ్లెక్సీల తో ప్రజలు, ప్రయాణికులు పరేషాన్ అవుతున్నారు. రోడ్డు కు ఇరువైపులా హకింపేట్ నుండి శామీర్ పేట్ వరకు రోజుకో ఫ్లెక్సీ వెలుస్తూనే ఉంది. అంతటి తో ఆగిందా అనుకుంటే కొత్తగా రూరల్ ప్రాంతం అలియాబాద్ చౌరస్తా నుండి తుర్కపల్లి వరకు అలియాబాద్ నుండి మూడుచింతలపల్లి వరకు ఎక్కడ చుసిన ఎతైనా భావనలకంటే ఎక్కువగా ఫ్లెక్సీ లు కనబడడం ఒక్కింత ఆచార్యనికి గురించేస్తుంది. పుట్టగొడుగుల్ల వెలుస్తున్న ఫ్లెక్సీలు అక్రమమా సక్రమమా అర్థం కావడం లేదంటున్నారు ప్రజలు. అక్రమం అంతే అధికారులు కళ్ళుమూసుకుని నిద్రపోతున్నారా ? థాయిలాల వేట తో సరిపెట్టు కుంటున్నారా ? సక్రమం అనుకుందామా అనుమతులు నిలిపివేసి దాదాపు సంవత్సరం కావాస్తున్న విషయం తెలిసిందే మరి పూటకో ఫ్లెక్సీ వెలుస్తున్న అధికారుల మౌనం పై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### తుంకుంట, శామీర్ పేట్ లో కొత్త నిర్మాణాలు :

తుంకుంట మునిసిపల్ పరిధిలో ఇప్పటికే పదుల సంఖ్యలో ఫ్లెక్సీ లు ఉండగా గత 6 నెలలుగా పూటకో ఫ్లెక్సీ వెలుస్తూనే ఉంది. ఇక శామీర్ పేట్ విషయానికి వస్తే సినీ పక్కిలో ఫ్లెక్సీల ఏర్పాటు జరుగుతున్నాయి. శామీర్ పేట్ మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీకి అనుమతులపై తరస్తాయి లో ఆరోపణలు, ఫిర్యాధిలు జరిగాయి ఐనా చర్యలు మాత్రం శూన్యం. ఫ్లెక్సీల ఏర్పాటు అనుమతులను గత ఏడాది మార్చి - ఏప్రిల్ మధ్యకాలంలో అనుమతులు ఇవ్వవద్దని ఆదేశాలు వచ్చిన విషయం తెలిసిందే కాని పుట్టగొడుగుల్ల ఫ్లెక్సీలు వెలుస్తున్న అధికారులు ఆ పక్కన చూడడమే మానేశారు. అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు, అక్రమ ఫ్లెక్సీలు ఎవ్వరు ఏర్పాటు చేసిన నేరుగా బుద్ధభవన్ లోని హైడ్రా కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చునని, అక్రమాలను ప్రోతహిస్తున్న అధికారుల పై సాక్షాధారాలతో పిర్యాదు చేయవచ్చని అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

### 9 గుర్తింపు :

శామీర్ పేట్ మండల పరిషత్ వద్ద ఫ్లెక్సీ ని వదిలేస్తే ఎప్పటికి తుంకుంట మునిసిపల్ పరిధిలో 9 అక్రమ ఫ్లెక్సీ లను గుర్తించిన్నట్లు అధికారులు చెప్పుకొచ్చారు. ఇదే నివేదికగా హైడ్రా కు అందించినట్లు




సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా, అధికారులు, ప్రజా ప్రతినిధుల అండతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

### మాకు ఎలాంటి సంబంధం లేదు:

ఫ్లెక్సీల ఏర్పాటు, అనుమతుల్లో మాకు ఎలాంటి సంబంధం లేదని తుంకుంట మునిసిపల్ కమిషనర్ వెంకట గోపాల్ చేతులు దులుపుకున్నారు. అక్రమంగా వెలుసున్న అడ్డుకోవడం, నిర్మాణాలనుఆపడం లేదు ఎందుకని వివరణ కోరగా ఏవిధంగా అనుమతులు ఇవ్వడానికే అధికారం లేదు ఏవిధంగా ఆపగలం హైడ్రా కు నివేదిక ఇచ్చాం వారే చూసుకుంటారని సమాధానం ఇవ్వడం గమనార్హం.

# తార్నాకలో 11 కేవి మెయిన్ విద్యుత్ సరఫరా కేబుల్లో చలరేగిన మంటలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక నాగార్జున నగర్ కాలనీలోని ఆశ్రయ రెసిడెన్సీ ముందు ఉన్న ట్రాన్స్ఫార్మర్కు విద్యుత్ను సరఫరా చేసే 11 కె వి మెయిన్ సప్లై కేబుల్లో అకస్మాత్తుగా మంటలు చలరేగాయి. అటువైపు వెళుతున్న వాహనదారులు గమనించి నాగార్జున నగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులకు సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే సంఘం నాయకులు డాక్టర్ అరుణ్ అయినాల, మల్లికార్జునరావులు విద్యుత్ అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన విద్యుత్ అధికారులు ఏ ఈ చంద్రశేకర్, సబ్ ఇంజనీర్ సాయిరాం,నవీన్ అత్యవసర విద్యుత్ సేవల సిబ్బంది అక్కడికి వెళ్లి సమస్యను పరిశీలించారు. కేబల్ పాతది(సర్వీసు అయిపోయింది) కావడంతో వేడెక్కి మంటలు వస్తున్నాయని తెలిపారు. రెండు రోజుల్లో పాత కేబుల్ను తొలగించి నూతన కేబుల్ వేస్తామన్నారు. కావునా అప్పటి వరకు స్థానికులు కొంత అప్రమత్తంగా ఉండాలనీ సూచించారు. ఈ కేబుల్ ద్వారానే తార్నాక నాగార్జున నగర్ కాలనీకి విద్యుత్ సరఫరా అవుతుంది. అప్రమత్తమైన కాలనీ వాసులతో పెను ప్రమాదం తప్పింది.





# సెల్ఫోన్ దొంగలను గంటలో పట్టుకున్న జినోమ్ వాలీ పోలీసులు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 18 :**

సెల్ఫోన్ దొంగలను గంటలో పట్టుకుని జినోమ్ వాలీ పోలీసులు కట కటాల పలుచ్చేశారు. ఈ సంఘటన జీనోమ్వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... భారత్ బయోటెక్ కంపెనీలో పని చేస్తున్న హరికృష్ణ విధులు ముగించుకుని రాత్రి దాదాపు 10:45 గంటల ప్రాంతంలో తుర్కపల్లి వైపు నడుచుకుంటు సెల్ ఫోన్ మాట్లాడుకుంటు వస్తున్నాడు. మార్గమధ్యలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఒక మోటర్ సైకిల్పై వేగంగా వచ్చి సెల్ ఫోన్ లాక్కొని పారిపోయారు. వెంటనే బాధితుడు తుర్కపల్లిలోని జీనోమ్వ్యాలీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి భారత్ బయోటెక్ నుంచి తుర్కపల్లి వైపు రోడ్డులో సీసీ కెమెరాల చెక్ చేసి గంట వ్యవధిలో కేసును చేదించారు. సెల్ ఫోన్ చోరికి పాల్పడిన తుర్కపల్లికి చెందిన చీర్ల ఠాగూర్, చీర్ల శ్రీశైలం లను అదుపులోకి తీసుకున్నారు. చోరీకి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు చేదనలో చురుకుగా పని చేసిన సిబ్బంది జంగయ్య, చందు, యాదగిరి, లక్ష్మణ్లను డీసీపీ, ఏసీపీలు అభినందించినట్లు సీఐ వెంకట్రెడ్డి తెలిపారు.




# ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ గడువు పెంచిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

## వలిగొండ నరసింహ ఓయూ విద్యార్థి నాయకుడు

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను అమలు చేసేందుకు రాష్ట్రాలకు అధికారం కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకై జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమీషన్ నియమించింది ఆ కమీషన్ పూర్తి నివేదికను సమర్పించి, కొన్ని మార్గదర్శకాలను ప్రభుత్వానికి అందించింది తదనంతరం అసెంబ్లీలో చర్చించడం జరిగింది, ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ సారథ్యంలో ఎస్సీలలోని వివిధ కులాల నుండి ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందుతున్న నేపథ్యంలో జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమీషన్ యొక్క గడువును మరో నెల రోజుల పాటు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంనకు, మాదిగ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అణిచివేత దోరణిలో పాలన ఉంటే, నేడు కాంగ్రెస్




ప్రభుత్వ ప్రజా పాలనలో వివిధ వర్గాల వాదనలకు స్పందించే నాయకత్వం ఉండడమే దేశంలో రాహుల్ గాంధీ కోరుకుంటున్న సామాజిక న్యాయం , రాజ్యాంగ స్ఫూర్తి అని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా ఆకాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎం సలహదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ, ఎమ్మెల్యే లకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలయ అర్చకులు, అధికారులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి రాజన్న ప్రసాదం అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు.

### ఆలయ విస్తరణ పనులపై సీఎం ఆరా

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో లాగా పనుల్లో జాప్యం చేయకుండా ఆలయం విస్తరణ పనులను వేగవంతం చేయాలని, రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



వేములవాడ ప్రజలు రాజన్న భక్తులు ఎంత కాలం నుంచి ఎదురు చూస్తున్నా రోడ్డు వెడల్పుకు సంబంధించి భూ సేకరణ కోసం నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. మహాశివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు చేయాలిమహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

